# వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు పార్ట్‌టైమ్ బీటెక్

» రాష్ట్రంలోని 12 ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతి

హైదరాబాద్ సిటీ, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): డిప్లొమో పూర్తి చేసి వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు పార్ట్‌టైమ్ బీటెక్ కోర్సులు అభ్యసించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి పార్ట్‌టైమ్ బీటెక్ కోర్సుల నిర్వహణకు రాష్ట్రంలోని 12 ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతి ఇచ్చింది. అనుమతులు పొందిన వాటిల్లో జేఎన్‌టీయూ అఫిలియేటెడ్ కళాశాలలు 7, ఉస్మానియా యూనివర్సిటీ అఫిలియేటెడ్ కళాశాలలు 5 ఉన్నాయి. ఈ పార్ట్ టైమ్ కోర్సులకు సాయంత్రం వేళల్లో తరగతులు జరుగుతాయి. కాగా, పార్ట్‌టైమ్ బీటెక్ కోర్సుల నిర్వహణకు ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు ఓ వైపు పోటీపడుతుండగా, జేఎన్‌టీయూ, ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలల ఉన్నతాధికారులు మాత్రం అసక్తి కనబరచడం లేదు. దీంతో ప్రభుత్వ కళాశాలల్లో తక్కువ ఫీజులతో చదువుకునే అవకాశం లేక చిరుద్యోగులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు కళాశాలల్లో చేరుతున్నారు. ఉస్మానియా, జేఎన్‌టీయూ కళాశాలల్లో వార్షిక ట్యూషన్ ఫీజు రూ.50వేలు ఉండగా, ప్రైవేటు కాలేజీల్లో ఏడాదికి రూ.లక్ష నుంచి 1.85లక్షల చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించాల్సి వస్తోందని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పార్ట్‌టైమ్ కోర్సుల నిర్వహణకు బోధనా సిబ్బంది కొరతను సాకుగా చూపుతున్న ఆయా యూనివర్సిటీల ఉన్నతాధికారులు.. ఒకరిద్దరు ఆచార్యులే ఉన్న కెమికల్ ఇంజనీరింగ్, జియో ఇన్ఫర్మాటిక్స్ సైబర్ సెక్యూరిటీ తదితర విభాగాలను ఎందుకు కొనసాగిస్తున్నారో చెప్పాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. క్యాంపస్ కళాశాలలో పార్ట్‌టైమ్ బీటెక్ కోర్సుల నిర్వహణ విషయమై జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావును వివరణ కోరగా ప్రిన్సిపాల్‌తో సంప్రదించి అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

**అనుమతి పొందిన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు**

| ఇంజనీరింగ్ కాలేజీ పేరు | బీటెక్ కోర్సులు/సీట్లు |
|---|---|
| వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి | సీఎస్ఈ-30, ఏఐఎంఎల్-30, ఈసీఈ-30 |
| సెయింట్ పీటర్స్ | సీఎస్ఈ-30, ఈసీఈ-15, ఈఈఈ-15 |
| సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ | సీఎస్ఈ (ఏఐఎంఎల్)-30, డేటాసైన్స్-30 |
| ఎంజీఐటీ | సివిల్-30, మెకట్రానిక్స్-30, మెటలర్జీ-30 |
| జయప్రకాశ్ నారాయణ | సీఎస్ఈ-60, సివిల్-30, ఈఈఈ-30, ఈసీఈ-30, మెకానికల్-30 |
| అనుబోస్ | ఈసీఈ-30 |
| అబ్దుల్ కలాం | ఈసీఈ-30, ఈఈఈ-30, మెకానికల్-30 |
| ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ | ఈసీఈ-30 |
| మెథడిస్ట్ | మెకానికల్-30, సీఎస్ఈ-30, ఈఈఈ-30 |
| స్టాన్లీ ఉమెన్స్ కాలేజ్ | సీఎస్ఈ ఏఐఎంఎల్-30, డేటాసైన్స్-30, ఈసీఈ-30 |
| సీబీఐటీ | సీఎస్ఈ-30, సివిల్-30, మెకానికల్-30 |
| మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీ | మెకానికల్-30 |

# విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించాలి..
- భవిష్యత్ ఏఐ - ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ దే..
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- మంథని జేఎన్టీయూలో 14వ వార్షికోత్సవం



**రామగిరి, మార్చి 11 (ఆంధ్రప్రభ) :** విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకొని.. విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించే దిశగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు నిచ్చారు. బుధవారం సాయంత్రం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూహెచ్ 14వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు హాజరై అకడమిక్ బ్లాక్ 2లో నూతన ఆడిటోరియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్- ఏఐపై కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు అవగాహన పెంచుకొని విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించాలన్నారు. కళాశాల సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐ అండ్ డేటాసైన్సెస్ మూడు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించి విద్యార్థులకు నూతన సాంకేతికలపై అవగాహన పెంపొందించు కోవడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందవచ్చన్నారు.

**కళాశాల అభివృద్ధికి ప్రతిపాదనలు..**

నూతన నిర్మాణానికి ప్రతిపాదనలు, టిసిఎస్ దిగ్గజం ఒప్పందం, 93 మంది విద్యార్థుల ప్లేస్ మెంట్ అవకాశాలపై మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవించారు. ముఖ్యంగా పలు అభివృద్ధి పనులను ప్రతిపాదనలను మంత్రి ముందు ఉంచారు. ప్రిన్సిపాల్ అతిథి గృహం, స్టాప్ క్వార్టర్ల నూతన నిర్మాణం, నూతన పరిపాలన భవనం, పెద్ద ఆడిటోరియ భవనం, సోలార్ ఏర్పాటు లాంటి అంశాలను జెఎన్ టియుహెచ్ ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో ప్రఖ్యాత కంప్యూటర్ దిగ్గజ సంస్థ టిసిఎస్ గత ఏడాది ఒప్పందం ప్రకారం ప్రతి ఏటా వంద మంది విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ప్లేస్ మెంట్ ఇవ్వాలని కోరారు. 2025లో, 2026 మొదటి సంవత్సరం 97 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. అనంతరం మంత్రి కళాశాల అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నైపుణ్యం పెంపొందించుకోవాలి



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు నియామకపత్రాలు అందిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

- విద్యార్థులకు మంత్రి శ్రీధర్‌బాబు సూచన

రామగిరి(మంథని): మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచించారు. పన్నూర్‌లోని మంథని జేఎన్టీయూ వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ అధ్యక్షతన వేడుకలు జరిపారు. మంత్రి మాట్లాడుతూ, తమ అభిరుచి, సామర్థ్యాలకు అనుగుణంగా ఉండే రంగాలను ఎంచుకుని కాలేజీల్లో చేరాలని, తద్వారా జీవితంలో విజయం సాధిస్తారన్నారు. ఉజ్వల భవిష్యత్‌కు ఉపకరించే ఇంగ్లిష్ భా షలో నైపుణ్యం సాధించాలని అన్నారు. అనంతరం టాపర్స్‌కు గోల్డ్‌మెడల్స్ అందజేశారు. వివిధ క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు, సరిఫికెట్లు అందజేశారు. అనంతరం బ్లాక్ -2లో ఏర్పాటు చేసిన సీవీ రామన్ ఆడిటోరియాన్ని మంత్రి శ్రీధర్‌బాబు, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు ప్రారంభించారు. రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మంథని జేఎన్టీయూలో టీసీఎస్ ఆయాన్ తొలిబ్యాచ్‌లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామకపత్రాలను మంత్రి అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, ఆర్జీ-3 జీఎం మధుసూదన్, పన్నూర్ సర్పంచ్ చిందం మహేశ్, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి, గోదావరిఖని ఏసీపీ రమేశ్, మంథని, గోదావరిఖని టూటౌన్ సీఐలు రాజు, ప్రసాద్ రావు, రామగిరి, కమాన్‌పూర్ ఎస్సైలు శ్రీనివాస్, ప్రసాద్, పీడీలు కృష్ణారెడ్డి, సునీల్, అధ్యాపకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మంత్రి

## ఏఐపై విద్యార్థులు పట్టు సాధించాలి

### జేఎన్టీయూ వార్షికోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

రామగిరి, మార్చి 11(ఆంధ్రజ్యోతి): దేశంలో సాంకేతిక అభివృద్ధి దిశగా పయనిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా విద్యార్థులు ఏఐపై పట్టు సాధించాలని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాత్రి జేఎన్టీయూ కళాశాల 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల లోని బ్లాక్-2లో మంత్రికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కళాశాలలో చేపట్టిన ఆడిటోరియంను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సాంకేతిక పట్టు సాధిస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐ అండ్ డేటా సైన్సెస్ మూడు రోజుల వర్క్‌షాప్ నిర్వహించి విద్యార్థులకు నూతన సాంకేతికతపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్‌తోపాటు అవకాశాలు పొందవచ్చన్నారు. కళాశాల అభివృద్ధికి తన వంతుగా సహాయం అందిస్తామని తెలిపారు. అనంతరం (మిగతా 8వ పేజీలో)

# ఏఐపై విద్యార్థులు పట్టుసాధించాలి

(5వ పేజీ తరువాయి)

వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కళాశాల కావల్సిన అభివృద్ధి పనులపై కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ మంత్రి దృష్టికి తీసికెళ్ళారు. టీసీఎస్ ఒప్పంద మేరకు 93 మంది విద్యార్థులకు ప్లేస్ మెంట్ అవకాశాలను కల్పించాల్సిందిగా కోరారు. ప్రిన్సిపాల్ ప్రత్యేక అతిథిగృహం, స్టాఫ్ క్వార్టర్లకు నూతన భవనం, సోలార్ ప్లాంట్ ప్రతిపాదనలు చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్లేస్‌మెంట్ లభించిన 100 మంది విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులకు మోడల్ అందించారు. యూనివర్సిటి వైస్ చాన్సలర్ కిషన్ కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ఆర్జీ-3 జీఎం మధుసూదన్, వైస్ ప్రిన్స్‌పాల్ ఉదయ్‌కుమార్, సర్పంచ్ చిందంమహేష్, మార్కెట్‌కమిటి చైర్మన్ పైనాల రాజు, మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు డీసీపీ భూక్యారాంరెడ్డి, ఏసీపీ మడత రమేశ్, సీఐ రాజు, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో వసతుల కల్పనకు కృషి

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే:** జేఎన్టీయూలో అన్ని రకాల వసతులు కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రామగిరి మండలం పన్నూరులోని మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం రాత్రి సుమారు రూ.కోటి నిధులతో అకడమిక్ బ్లాక్-2లో నిర్మించిన నూతన ఆడిటోరియాన్ని ప్రారంభించారు. కళాశాల అధ్యాపకుడు శివరామకృష్ణ వేసిన 3డీ చిత్రాన్ని తిలకించారు. యూనివర్సిటీ అధికారులతో కళాశాల అభివృద్ధిపై సమీక్షించారు. అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవంలో పాల్గొని జ్యోతి వెలిగించారు. టీసీఎస్ ఆధ్వర్యంలో వివిధ



జ్యోతి వెలిగిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, జేఎన్టీయూహెచ్ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి, జీఎం మధుసూదన్, ప్రిన్సిపల్ విష్ణువర్ధన్

కంపెనీలకు ఎంపికైన 92 మంది విద్యార్థులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంత విద్యార్థులు సైతం ఉన్నత విద్య అభ్యసించేలా జేఎన్టీయూ కళాశాలను ఈ ప్రాంతానికి తీసుకువచ్చామన్నారు. ఉన్నత విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసేలా టీసీఎస్ అయాన్‌తో గతేడాది ఒప్పందం చేసుకొన్నామన్నారు. ఆరునెలల పాటు సాగిన శిక్షణలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పతకాలను అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జేఎన్టీయూహెచ్ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, ఆర్జీ-3 జీఎం మధుసూదన్, వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్, మంథని మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కృత్రిమ మేధపై విద్యార్థులు పట్టు సాధించాలి

రామగిరి, మార్చి 10: కృత్రిమ మేధపై కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు అవగాహన పెంచుకొని విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించాలని మంథని జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్ పిలుపునిచ్చారు. కళాశాల సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐ అండ్ డేటా సైన్స్‌పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ జరుగుతుంది. ప్రిన్సిపాల్ ముఖ్యతిథిగా హాజరై మాట్లా డుతూ నూతన సాంకేతికలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్‌లో మంచి అవకాశాలు పొందవచ్చని అన్నారు. వర్క్‌షాప్‌లో కళాశాలకు చెందిన ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు హాజరయ్యారు. వర్క్‌షాప్ కన్వీనర్ డా.తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు జేఎన్‌టీయూలో ఆడిటోరియం ప్రారంభం

రామగిరి, మార్చి 10: మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల అకడమిక్ బ్లాక్-2లో నిర్మించిన నూతన ఆడిటోరియంను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, పరిపాలన అధికారి సుమన్, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# స్పేస్ సైన్స్‌పై అవగాహన


కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఇస్రో ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ అవేర్‌నెస్ ట్రైనింగ్ (స్టార్ట్-2026) కార్యక్రమంలో జేఎన్‌టీయూ ఈసీఈ విద్యార్థులు బుధవారం పాల్గొన్నారు. స్పేస్ ప్రోగ్రామ్ ఆఫీస్ డైరెక్టర్ డాక్టర్ తీర్థ ప్రతిమ్‌దాస్ ప్రసంగాన్ని విన్నారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ కళాశాల ఈసీఈ అధ్యాపకురాలు టి.మాధవికుమారి తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ట్-2026 ప్రారంభ ఉపన్యాసం



**ఆన్‌లైన్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు**

**బాలానగర్:** యూసీఈఎస్‌టీహెచ్, జేఎన్‌టీయూహెచ్ నుంచి 42 మంది విద్యార్థులు స్టార్ట్-2026 ప్రారంభ ఉపన్యాసానికి హాజరయ్యారు. ఇది ఆన్‌లైన్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ అవేర్‌నెస్ శిక్షణ. ఐఎస్‌ఆర్‌ఓ ప్రధాన కార్యాలయం, స్పేస్ ప్రోగ్రాం ఆఫీస్, డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ (ఐఐఆర్‌ఎస్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. కార్యక్రమాన్ని ఐఎస్ఆర్‌ఓ చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్, ఐఎస్ఆర్‌ఓ సైంటిఫిక్ సెక్రటరీ గణేష్ పిళ్లై, ఐఎస్ఆర్‌ఓ మాజీ చైర్మన్ ఏఎస్ కిరణ్‌కుమార్ సమక్షంలో బుధవారం ప్రారంభించారు. కనీసం 70 శాతం హాజరు ఉన్న విద్యార్థులకు సర్టిఫికెట్ అందుతుంది. యూసీఈఎస్‌టీహెచ్‌లోని ఈసీఈ విభాగం హెచ్‌ఓడీ ప్రొఫెసర్ టి. మాధవి కుమారి క్యాంపస్‌లో స్టార్ట్-2026కు స్థానిక సమన్వయకర్తగా ఉన్నారు.




# ఉద్యోగులకు పార్ట్‌టైమ్ బీటెక్

## రాష్ట్రంలోని 12 ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతి

ఆసక్తి చూపని జేఎన్‌టీయూ, ఉస్మానియా!

9